విజయవాడ నగరపాలక సంస్థ కౌన్సిల్ నిర్ణయము కొరకు ది. 03-11-2011న ప్రత్యేక అధికారి గారి ముందుంచబడిన అంశములు.

1/94 - శ్రీమతి ఎస్. అపర్ణాదేవి, డి.ఎస్.ఎం.సి., హైస్కూలు, విధ్యాధరపురం నందు ఎస్.ఏ. (సోషల్) గా పనిచేయుచూ తన కుటుంబ సభ్యుల కోరిక మేరకు ది.15-09-2011 నుండి స్వచ్ఛంద పదవీ విరమణ చేయుటకు అనుమతించవలసినదిగా కోరియున్నారు. అందుపై ఈ ఆఫీసు వారు ది.24-06-2011న గల నోటీసులో స్వచ్ఛంద పదవీ విరమణపై మరియొక్కసారి ఆలోచించి, నిర్ణయము తీసుకోవలసినదిగా కోరగా, ది.04-07-2011వ తేదీ గల ఆమె లేఖలో శ్రీమతి ఎస్.అపర్ణాదేవి, ఎస్.ఏ. (సోషల్) గారు తాను స్వచ్ఛంద పదవీ విరమణ చేయుటకు నిశ్చయించుకొనినాననియు, కనుక తనను స్వచ్ఛంధ పదవీ విరమణ చేయుటకు అనుమతించవలసినదిగా కోరియున్నారు.

కనుక శ్రీమతి ఎస్. అపర్ణాదేవి, ఎస్.ఏ. (సోషల్) గారిని ది.30-09-2011 నుండి ఆమె యొక్క అభ్యర్ధనను పరిగణనలోనికి తీసుకొని ఆమె స్వచ్ఛంద పదవీ విరమణ చేయుటకు అనుమతిస్తూ వ్రాసిన ఆఫీసు సూచనను చదవటమైనది.
(ఆర్.సి.కె3-126958 / 2011)

2/95- విజయవాడ నగరపాలక సంస్థచే JNNURM పథకం క్రింద చేపట్టబడిన వివిధ అభివృద్ధి పనులకు అవసరమైన 30% నిధులను సమకుర్చుకొనుటకు రూ. 50 కోట్లు మొత్తమును కార్పోరేషన్ బ్యాంక్ నుండి పొందుటకు ది.18.09.2010, నెం.531 గల కౌన్సిల్ వారి తీర్మానములో అమోదించడమైనది.

సదరు తీర్మానము ప్రకారము కార్పోరేషన్ బ్యాంక్ నుండి పొందుటకు ప్రభుత్వము వారిని ది.13.04.2011 మరియు ది.08.09.2011 గల లేఖ నెం. 10196/JNNURM ద్వారా అనుమతి కోరటమైనది. అందుపై ప్రభుత్వము వారు ది.02.11.2011 తేది గల జి.ఓ.యం.యస్. నెం.502 నందు కార్పోరేషన్ బ్యాంక్ నుండి రూ.50 కోట్లు మొత్తము విజయవాడ నగరపాలక సంస్థ అస్తులను తనఖా పెట్టు షరతుతో ప్రస్తుత వడ్డి రెట్లపై పొందుటకు అనుమతించినారు.

సదరు ఋణము మొత్తమును కార్పోరేషన్ బ్యాంక్ నుండి పొందుటకు అనుమతించబడిన ప్రభుత్వ ఉత్తర్వులను కౌన్సిల్ వారి ముందు ఉంచుచు మరియు రూ.75 కోట్లు విలువైన నగరపాలక సంస్థ అస్తులను గుర్తించి ఋణము పొందుటకుగాను తనఖా పెట్టుటకు మరియు ఎస్క్రో ఎక్కౌంటు నిర్వహించుటకు కౌన్సిల్ వారి అమోదమును కోరుచూ వ్రాయబడిన ఆఫీసు సూచన చదవడమైనది. జి.ఓ కాపిని జతపరచడమైనది.
(అర్.సి. 10196 / JNNURM / 2006)

3/96 - విజయవాడ నగరపాలక సంస్థ ప్రజారోగ్య శాఖలో 4వ డివిజను నందు గల మదర్ థెరిస్సా డ్వాక్వా గ్రూపు (Group No: 406) లో డ్వాక్వా వర్కరుగా పని చేయుచున్నటువంటి శ్రీమతి పెందుర్తి సముద్రవేణి, ది.21-09-2011న ఉదయము పూట విధులు నిర్వహిస్తున్న సమయములో గాంధీ బొమ్మ సెంటరు, కె.టి.రోడ్డు వద్ద ప్రమాదము జరిగి ది.21-09-2011న సదరు డ్వాక్వా వర్కరు మరణించుట జరిగినది.

ఆ తదుపరి వారి కుటుంబ సభ్యులయిన శ్రీ పి. కర్ణ, S/o. పి. సముద్రవేణి వారి కుటుంబమునకు ఎటువంటి ఆధారము లేదని అందుచేత వారికి మట్టి ఖర్చులు మరియు ఎక్స్‌గ్రేషియా చెల్లించవలసినదిగాను మరియు మరణించిన వారి కుటుంబ సభ్యుల స్థానములో వారికి ఉద్యోగ అవకాశము కల్పించవలసినదిగా కోరియున్నందున,

వారి కుటుంబ సభ్యులయిన శ్రీ పి.కర్ణ, S/o. సముద్రవేణి గారికి రూ.2,000/-లు మట్టి ఖర్చుల నిమిత్తము, రూ.50,000/- ఎక్స్‌గ్రేషియా నిమిత్తము నగరపాలక సంస్థ జనరల్ ఫండు అక్కౌంటు నుండి ఓచరు నెం: 7376 మరియు 7377/10-2011(SBI) చెల్లించటము జరిగినది మరియు పై తెల్పిన కుటుంబ సభ్యులకు చనిపోయిన వర్కర్ల స్థానములో అదే గ్రూపు నందు డ్వాక్వా వర్కర్లుగా ఉద్యోగ అవకాశము కల్పించడము జరిగినది. అందుపై సదరు విషయము నందు ఆఫీసు వారు తీసుకున్న చర్యలను ర్యాటిఫై చేయవలసినదిగా కౌన్సిలు వారిని కోరుచూ వ్రాయబడిన ఆఫీసు సూచనలను చదవడమైనది. (ఆర్.సి.ఎఫ్15-129089/2011)

సెక్రటరీ ఇన్‌ఛార్జి,
విజయవాడ నగరపాలక సంస్థ.

టు
ప్రత్యేక అధికారి, నగరపాలక సంస్థ, విజయవాడ మరియు
కలెక్టరు, కృష్ణా వారికి.
నకలు:- అందరు అధికారులకు,
,, కమీషనరు గారికి,
,, నోటీసు బోర్డునకు.

## పుర పరిపాలనా శాఖ

శ్రీ అశోక్ మౌర్య ఏలూరి,
ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ మరియు
మున్సిపల్ సెక్రటరీ ఇన్‌చార్జి,
నగరపాలక సంస్థ, విజయవాడ.

టు
మహారాజశ్రీ ప్రత్యేక అధికారి,
నగరపాలక సంస్థ, విజయవాడ
మరియు జిల్లా కలెక్టరు, కృష్ణా వారికి

తేది. 05-11-2011

ఆర్యా,

విషయము :- సమావేశములు - కౌన్సిల్ సమావేశములు - తీర్మానములు - పంపుట - గురించి.

-:-

డి.03-11-2011న జరిగిన కౌన్సిల్ తీర్మానములు ఇందుతో పంపడమైనది.

భవదీయ,

నకలు: అందరు అధికారులకు మరియు
అందరు సూపరింటెండెంటులకు
,, కమీషనరు గారికి.

సెక్రటరీ ఇన్‌చార్జి

## డి.03-11-2011న జరిగిన కౌన్సిల్ తీర్మానములు

1/94 - ఆమోదించడమైనది.

2/95 - బెనిఫిషరీ కంట్రిబ్యూషన్ వసూలు కొరకు తీసుకున్న చర్యలు మరియు యాక్షన్ ప్లానుతో తదుపరి సమావేశము నందుంచవలసినదిగా తీర్మానించడమైనది.

3/96 - ఎక్స్‌గ్రేషియా మరియు మట్టి ఖర్చుల నిమిత్తము చెల్లించిన మొత్తమును ర్యాటిఫై చేయుచూ, ఔట్ సోర్సింగ్ ఎంప్లాయిమెంట్ కనుక డ్వాక్వా గ్రూపు వారి ద్వారా ఉద్యోగము కల్పించుటకు ఆమోదించడమైనది.

సం./- అశోక్ మౌర్య ఏలూరి,
సెక్రటరీ ఇన్‌చార్జి,
నగరపాలక సంస్థ, విజయవాడ

సం./- యస్.ఎ.యం. రిజ్వీ,
ప్రత్యేక అధికారి,
విజయవాడ నగరపాలక సంస్థ
మరియు జిల్లా కలెక్టరు, కృష్ణా.

// నకలు//